నేటి దినపత్రిక
సూర్య
కర్నూలు | నంద్యాల
శుక్రవారం | 06 అక్టోబర్ 2023 | పేజీలు 8

# బీజేపీ జిల్లా కార్యవర్గం నియామకం


ఉపేంద్ర


రాఘవులు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ కర్నూలు జిల్లా కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ గురువారం నియమించారు. పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నూతన జిల్లా కమిటీలో పదాధికారులను, వివిధ మోర్చాల అధ్యక్షులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

**జిల్లా నూతన కార్యవర్గం ఇదే:** నూతనంగా 14మంది పదాధికారులను నియమించారు. ప్రధాన కార్యదర్శులుగా నలుగురికి చోటు లభించింది. ఇందులో ఆకమతోట రామక్రిష్ణ (మంత్రాలయం), బోడ ఉపేంద్రకుమార్(ఆదోని),

మిగతా 2లో


యోగానంద్


నూరువలీఖాన్


గొందిపర్ల మాలతి

### 856 అడుగులకు చేరిన

# శ్రీశైలం డ్యాం నీటిమట్టం

- ఎడమ గట్టు భూగర్భ విద్యుత్ కేంద్రంలో 3.127 మి.యూ విద్యుత్ ఉత్పత్తి



**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** శ్రీశైలం డ్యాం నీటిమట్టం గురువారం సాయంత్రం సమయానికి 856 అడుగులకు చేరింది.కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైలం జలాశయానికి ఎటువంటి వరద ప్రవాహం లేనప్పటికీ జలాశయం బ్యాక్ వాటర్ ద్వారా దిగువ ప్రాంతాలకు నీటిని విడుదల చేశారు.పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కు 1000 క్యూసెక్కులు, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 2,270 క్యూసెక్కులు,హంద్రీనీవా సుజలా స్రవంతికి 1,688 క్యూసెక్కులు, తెలంగాణ రాష్ట్ర పరిధిలోని ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తికి 6,016 క్యూసెక్కులు మొత్తంగా 11,114 క్యూసెక్కుల నీటిని మిగతా 2లో



మాట్లాడుతున్న కలెక్టర్ జి.సృజన

### సుందరీకరణంగా ఏర్పాటు చేసిన ఖానా - ఖజానా ఈట్ స్ట్రీట్‌ను

# ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావడం సంతోషం

- కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** కర్నూలు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఎంతో సుందరీకరణంగా ఏర్పాటు చేసిన ఖానా - ఖజానా ఈట్ స్ట్రీట్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావడం చాలా సంతోషంగా ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్.జి.సృజన అన్నారు. గురువారం నగరంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి క్రింద కర్నూలు స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రూ 1.83 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కర్నూలు ఖానా ఖజానా ఈట్ స్ట్రీట్- ప్లే ఏరియా - ఈవెంట్స్ ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మునిసిపల్ కార్పొరేషన్ అంటే స్వచ్ఛమైన వాతావరణం, మంచి నీటిని, మౌలిక సదుపాయాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావడంలో ముఖ్య పాత్ర పోషిస్తారని మిగతా 2లో

### నంద్యాల ప్రజలకు అందుబాటులో

# మరో షాపింగ్ మాల్


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న చేస్తున్న అనసూయ భరద్వాజ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల ప్రజలకు జివి షాపింగ్ మాల్ అందుబాటులోకి వచ్చిందని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డిలు అన్నారు. ప్రజలు షాపింగ్ మాల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నంద్యాల పట్టణంలోని రాజ్ థియేటర్‌సమీపంలో జివి షాపింగ్ మాల్‌ను ప్రముఖ సినీ,టెలివిజన్ తార అనసూయ భరద్వాజ్ మిగతా 2లో

- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే శిల్పా, ఎంపీ పోచా
- అందుబాటు ధరల్లో సేవలు అందిస్తాం
- గుట్టం సోదరులు



సూర్య





### సుందరీకరణంగా ఏర్పాటు చేసిన ఖానా - ఖజానా ఈట్ స్ట్రీట్‌ను

### ప్రజలకు అందుబాటులోకి

# తీసుకోని రావడం సంతోషం



(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. ఈరోజు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం విజయవంతమైన మొదటి అడుగుగా నేను భావిస్తున్నాని, ఇలాంటి విజయవంతమైన అడుగులు ఇంకా ఎన్నో కెఎమ్సి ఆధ్వర్యంలో మరెన్నో విజయవంతమైన అడుగులు వేయాలని అనుకుంటునన్నారు. అలాగే ఇటువంటి సుందరీకరమైన ప్రదేశాలను శుభ్రంగా ఉంచుకునే బాధ్యత ప్రజల మీద చాలా ఉందన్నారు. అలాగే నగర మేయర్ బి.వై.రామయ్య మాట్లాడుతూ కర్నూలు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలో ఏర్పాటు చేసిన ఖానా ఖజానా ఈట్ స్ట్రీట్ ఈరోజు ప్రారంభించుకుంటున్నామని, అయితే ఇది కేవలం మొదలు మాత్రమే అని కొండారెడ్డి బురుజు, అశోక్ నగర్, డాక్టర్ కాలనీ వద్ద పార్కుల అభివృద్ధి కూడా జరుగుతుందని అన్నారు . కర్నూల్ నగరాన్ని కాలుష్యం లేని నగరంగా తీర్చిదిద్దడానికి ప్రజలు కూడా ఎంతో సహకరిస్తున్నారని అందుకే స్వచ్ఛ సర్వేక్షన్ సిటిజన్ ఫీడ్ బ్యాక్ కి సంబంధించి దేశంలో కర్నూలు జిల్లా 55వ స్థానంలో ఉందని, రాష్ట్రంలో రెండో స్థానంలో ఉందని అన్నారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ మాట్లాడుతూ ఇటువంటి అద్భుతమైన ప్రదేశాలలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఇటువంటి సుందరికరమైన ప్రదేశాన్ని శుభ్రంగా ఉంచుకోవడంలో కర్నూల్ ప్రాంత ప్రజలు బాధ్యతతో ఉండాలన్నారు. కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్ర



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కర్నూలు ప్రాంతాన్ని మరింత అభివృధి పరిచేందుకు మునిసిపల్ కమిషనర్‌గా ఐఏఎస్ ఆఫీసర్‌ని నియమించడం జరిగిందని అందుకే ఈ రోజు జనసంచారం లేని ప్రదేశంలో ఇంతటి అద్భుతమైన ఖానా ఖజానా స్ట్రీట్ ఏర్పాటు చేయడం చాలా ఆశ్చర్యానికి గురిచేసిందని అన్నారు. కొండారెడ్డి బురుజు వద్ద కూడా ఫుడ్ స్టాల్, ప్రత్యేకమైన లైటింగ్ ప్రదేశాన్ని ఏర్పాటు చేసే విధంగా కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ కర్నూలు



ప్రజలకు సాయంత్రం కొద్దిసేపు కుటుంబ సభ్యులతో ఆనందంగా సమయం గడిపేందుకు ఇటువంటి ప్రదేశాన్ని అందుబాటులోకి తీసుకోని వచ్చినందుకు కర్నూలు మునిసిపల్ కార్పొరేషన్ వారికి అభినందనలు తెలిపారు. కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ ఎంతో నిరుపయోగంగా ఉన్న స్థలాన్ని ఇంత సుందరంగా తీర్చిదిద్ది కర్నూల్ నగర ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చినందుకు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. మునిసిపల్ కమిషనర్ భార్గవ తేజ మాట్లాడుతూ బిర్లా గేట్ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించిన అనంతరం రైల్వే ట్రాక్ మూసి వేశారని అప్పటినుండి ఈ ప్రదేశమంతా నిరుపయోగ ప్రదేశంగా ఉండేదని, అటువంటి ప్రదేశాన్ని ఇంత సుందరీకరణంగా మార్చి ఇటువంటి ఆహ్లాకరమైన ప్రాంతాన్ని కర్నూలు జిల్లా ప్రజలు అందుబాటులోకి తీసుకొని రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, స్థానిక కార్పొరేటర్ సత్యనారాయణమ్మ, కాటసాని శివ నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 856 అడుగులకు చేరిన శ్రీశైలం డ్యాం నీటిమట్టం

(మొదటిపేజీ తరువాయి)

విడుదల చేశారు.బుధవారం ఉదయం నుంచి గురువారం ఉదయం వరకు భూగర్భ విద్యుత్ కేంద్రంలో 3.127 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసి ఉత్పాదన అనంతరం ఆ నీటిని నాగార్జునసాగర్కు విడుదల చేశారు.ప్రస్తుతం జలాశయంలో 94.4570 టీఎంసీల నీరు నిల్వగా ఉంది.

## బీజేపీ జిల్లా కార్యవర్గం నియామకం

(మొదటిపేజీ తరువాయి)

బి.మల్లేష్‌నాయుడు (కోడుమూరు), బి.కోటేశ్వరుడుయాదవ్ (పత్తికొండ), ఉపాధ్యక్షులుగా జంపాల యోగానంద్ (కర్నూలు), బి.ఎల్.నారాయణ (ఎమ్మిగనూరు), నాగేశ్వరరావు (కర్నూలు), బి.సూర్యప్రకాష్ (కర్నూలు), సుధా(ఆదోని)లను నియమించారు. కార్యదర్శులుగా ఐదుగురికి చోటు కల్పించారు. కౌండిన్య రాఘవులు (కోడుమూరు), కె.ఎస్.భగత్(కర్నూలు), పి.నరసింహులు (ఎమ్మిగనూరు), కె.రమాకాంత్(ఆదోని), బి.కాశమ్మ(ఆలూరు)కు చోటు లభించింది. భారతీయ జనతాపార్టీ యువ మోర్చ జిల్లా అధ్యక్షునిగా కర్నూలుకు చెందిన జె.కేశవరామచౌదరి, ఓబీసీ మోర్చా అధ్యక్షునిగా ఆదోనికి చెందిన మలేకర్ శ్రీనివాస్, మహిళా మోర్చా అధ్యక్షురాలుగా కర్నూలుకు చెందిన గొందిపర్ల మాలతి, ఎస్సీ మోర్చ అధ్యక్షునిగా కర్నూలుకు చెందిన పి.శ్రీనివాసులు, మైనార్టీ మోర్చా అధ్యక్షునిగా కర్నూలుకు చెందిన నూర్‌వలిఖాన్‌ను నియమించారు. మిగిలిన కార్యవర్గం, వివిధ మోర్చాలు, సెల్ అధ్యక్షులను మరో విడతలో నియమించనున్నారు. నూతన కమిటీ నియామకంపై పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.

### రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు

## ఆస్పరి విద్యార్థి ఎంపిక

**ఆస్పరి మేజర్‌న్యూస్** : ఆస్పరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పి. వర్షిత అనే విద్యార్థినీ రాష్ట్ర వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ కుమారి, పిఇటి ఆనంద్‌రావులు తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ, కర్నూలు జిల్లా ఔట్‌డోర్ స్టేడియంలో 2వ తేదిన నిర్వహించిన ఎస్‌జిఎఫ్ స్కూలు గేమ్స్ వాలీబాల్ పోటీల్లో ఆస్పరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మంచి ప్రతిభ కనపరిచి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక కావడం గర్వకారణమన్నారు. ఈనెల 7వ తేది నుండి 9వ తేది వరకు కడప జిల్లాలోనే మైదకూరులో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొంటుందని వారు తెలియజేశారు. ఈ పోటీల్లో కూడ మంచి ప్రతిభ కనపరిచి పాఠశాలకు, ఆస్పరి గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. విద్యార్థినీ రాష్ట్రస్థాయికి ఎంపికైనందు వలన ఉపాధ్యాయ బృందం కమిటీ సభ్యులు, గ్రామస్తులు, విద్యార్థులు వర్షితకు అభినందనలు తెలిపారు.

## జగనన్న ఇళ్ల కాలనీ లేఔట్‌ను పరిశీలించిన కలెక్టర్

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఈ నెల 2వవారంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా పూర్తయిన జగనన్న ఇళ్ల కాలనీలను వర్చువల్‌గా ప్రారంభించనున్న నేపథ్యంలో ఓర్వకల్లు జగనన్న ఇళ్ల కాలనీని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డితో కలిసి గురువారం జిల్లా కలెకటర్ జి.సృజన పరిశీలించారు. ఇంటింటికి విద్యుత్, నీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే సోక్ పిట్‌లను నిర్మించాలని సూచించారు. ఆర్చ్‌లకు రంగులు వేయాలని, కాలనీని అందంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట హౌసింగ్ పీడీ సిద్ధలింగమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగరాజు, ఎస్పీడీసీఎల్ ఎస్ఈ ఉమాపతి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, ఓర్వకల్లు తహసీల్దార్ శివప్రసాద్‌రెడ్డి, ఎంపీడీవో



పరిశీలిస్తున్న కలెక్టర్

శివనాగప్రసాద్, హౌసింగ్ ఏఈ రామయ్య, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ, జడ్పీటీసీ రంగనాథగౌడ్, వార్డు మెంబర్ శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

### ఆదోని చుట్టూ గ్రామాలకు

## తాగునీటి ఎద్దడి తప్పేలా లేదు

**– శాసనసభ్యుడు, అధికారుల నిర్లక్ష్యం**

**– ప్రస్తుతం ఉన్న బసాపురం ఎస్ఎస్ ట్యాంకు**

**– టీడీపీ మాజీ ఇంచార్జీ కృష్ణమ్మ**



సమస్యలను తెలుసుకుంటున్న టీడీపీ మాజీ ఇంచార్జీ కృష్ణమ్మ

**ఆదోని రూరల్, మేజర్‌న్యూస్ :** ఆదోని ప్రజల దాహార్తి తీర్చడం లో కీలకంగా ఉన్న బసాపురం ఎస్ఎస్ ట్యాంకు దెబ్బతిని రెండు నెలల కాలం గడిచి పోయింది. అయినా ఇప్పటి వరకు స్పందించలేదు. ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి మీకు ప్రజల స్థలాల మీద తెలుగుదేశం పార్టీ నాయకుల మీద పెట్టే శ్రద్ధ ఆదోని ప్రజల మీద వారి సమస్యల మీద పెడితే బాగుంటుందని మాజీ టీడీపీ ఇంచార్జీ గుడిసె కృష్ణమ్మ పేర్కొన్నారు. బాబు కోసం మేము సైతమంటూ, పెద్దతుంబళం గ్రామంలో ఆరవ వార్డులో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎస్ఎస్ ట్యాంకుకు నాసి రకంగా పనులు చేపట్టి ప్రజలకు తాగునీటి ఏద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మురళీ, గిరిధర్, శ్రీనివాస్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

### ప్రతి పేదవాడికి

## ఆరోగ్య సురక్షతో భరోసా

**మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ :** ప్రతి పేదవాడికి ఆరోగ్య సురక్షతో ఉచిత వైద్యం భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపిడఓ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని బుధూరు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు వైద్యులను సంప్రదించి రక్తపరీక్షలు చేయించుకొని మెడిసిన్ పొందారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు జక్కయ్య, వైద్యాధికారులు భావన, వసంత కుమారి, గోవిందమ్మ, రవీంద్ర, దీపక్, మహేశ్వరి, ఆర్.ఐ ఆనంద్, విఆర్ఓ నాథనియేల్, ఎఎన్ఎం స్వాతి, విఏ లీలావతి టెక్నికల్ అసిస్టెంట్లు రేణుక, ఫీల్డ్ అసిస్టెంట్లు లక్ష్మీ నారాయణరెడ్డి, సిబ్బంది, పాల్గొన్నారు.

### నంద్యాల ప్రజలకు అందుబాటులో

# మరో షాపింగ్ మాల్

(మొదటిపేజీ తరువాయి)

ప్రారంభించారు. షోరూమ్ అధినేతలు గుబ్బం ఉమా మహేశ్వరరావు, వాసు, మురళి అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవానికి అనసూయతోపాటు ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్ని సా, స్వతంత్ర కౌన్సిలర్ శ్యామ్‌సుందర్‌లాల్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. భద్రాద్రి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ చైర్మెన్ చేరుకూరి కృష్ణమూర్తి మొదటి కొనుగోలు దారుగా వ్యవహరించారు. ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ జిల్లా కేంద్రంగా మారిన తర్వాత నంద్యాలలో ప్రముఖ కంపెనీలు తమ సంస్థలను ఏర్పాటు చేస్తున్నాయన్నారు.



నంద్యాలలో సందడి చేస్తున్న అనసూయ భరద్వాజ్

గుబ్బం సోదరులు మాట్లాడుతూ ఆంధ్రా, తెలంగాణాలో వినియోగదారుల అభిమానాన్ని జివి మాల్ పొందుతుందన్నారు. జివి మాల్‌లో కుటుంబానికి అవసరమైన అన్ని డిజైన్లతో అందిస్తున్నామన్నారు. నాణ్యతతోపాటు ప్రజలకు అందుబాటు ధరలతో అందిస్తున్నామన్నారు. నంద్యాలలో అనసూయ భరద్వాజ్ సందడి చేశారు. ఆమెను చేసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు



నంద్యాలలో సందడి చేస్తున్న అనసూయ భరద్వాజ్

మాల్ వద్దకు వచ్చారు. అభిమానులతో కాసేపు సందడి చేసిన ఆమె సెల్ఫీలు దిగారు.

# నిజాయితీని చాటుకున్న ఆర్టీసీ డ్రైవర్..!

**రూ.33 వేల నగదుతో పాటు బ్యాగ్ అందజేత**



ప్రయాణికుడికి బ్యాగు నగదును అందజేస్తున్న ఆర్టీసీ సిబ్బంది

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** బస్సులో ప్రయాణికుడుపోగొట్టుకున్ననగదును అప్ప గించి ఎమ్మిగనూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ వాసు తమ నిజాయితీని చాటు కున్నారు. సిబ్బంది తెలిపిన వివరాల ప్రకార ం.. బళ్లారి బస్సులో ప్రయాణం చేస్తున్నా సీ.బెళగల్‌కు చెందిన రామాంజనేయులు తనబ్యాగును బస్సులోనే మర్చిపోయాడు. బస్సు దిగిన తర్వాత చూసుకుంటే తన బ్యా గు కనపడలేదు.వెంటనే ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ అమర్నాథ్‌కు సమాచారం అందిం చాడు. దీంతో డిఎం ఆ బస్సు డ్రైవర్ను అప్రమత్తం చేయడంతో ఆ బ్యాగును కె ఎస్ వాసులు హ్యాండ్ ఓవర్ చేసుకొని తదుపరి డిపో క్లర్క్ అందజేశారు. అందులో 32 వేల రూపాయల నగదు బ్యాంక్ ఐడెంటిటీ కార్డు ఇతర వస్తువులను గురువారం డిపో మేనేజ ర్‌చేతుల మీదుగా పంపాపతి సూపరింటెం డెంట్ పర్సనల్ కుమార్ డిపో అకౌంటెంట్ నాగరాజు డిపో అసిస్టెంట్ మేనేజరు సమ క్షంలో ప్రయాణికుడు రామాంజనేయులకు అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ నేను ఎమ్మిగనూరు డిపోకు వచ్చినప్పట్నుంచి ఒక కండక్టర్ సెల్ ఫోను , ఇంకొక డ్రైవరు లాప్టాప్ ను, ఇటీవలే ఏపీఎస్ఆర్టీసీ ఎమ్మిగనూరు డిపో నుండి అందజేశామని గుర్తు చేశారు. నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ డ్రైవర్, కండక్ట ర్లను పలువురు సిబ్బంది అభినందించారు. అలాగే డిపో నుండి ప్రతి పౌర్ణమి కి స్పెషల్ బస్సు సర్వీస్ ఏర్పాటు చేయడం జరిగిందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల న్నారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ నాగరాజు, డిపోలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పంపయ్య, సూపరింటెండెంట్ పర్సనల్ పంపాపతి అకౌంటెంట్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## ALLAGADDA MUNICIPALITY

Address : Ahobilam Road, Allagadda
Telephone No : 8978885220
E-mail id :mc.allagadda @cdma.gov.in.

**E-Tender: Upgradation & Construction of CC Roads**
**Tender Notification No. 06(1-8)/GGMP/ALGM : Dated.06-10-2023**
**Bid Document Download Start Date and Time : 06-10-2023 @ 10.00 AM**
**Bid Document Download End Date and Time : 20-10-2023 @ 04.00 PM**
**Bid Submission Closing Date and Time : 20-10-2023 @ 04.30 PM**
**E-Tender Website: https://tender.apeprocurement.gov.in/**
**E-Mail ID for Clarifications/Communication: mc.allagadda@cdma.gov.in**
**Note:** Any addendum/corrigendum / bid clarifications / time extension shall be issued on the website only. No separate press notification shall be issued.
**Contact No: 8978885220 & 9398828017**

**Sd/-A.V Ramesh Babu**
**Commissioner,**
**Allagadda Municipality.**


## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



ఆత్మహత్య చేసుకున్న రాము

**హొళగుంద, మేజర్ న్యూస్‌:** హొళగుం దకు చెందిన రాము (45) అనే వ్యక్తి తన ఇంట్లో ఉరి వేసుకు ని ఆత్మహత్య చేసు కున్నట్లు ఏఎస్ఐ శ్రీనివాసులు తెలిపా రు. బుధవారం రాత్రి నిద్రిస్తున్న సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడన్నా రు.రాము చాలా రోజుల నుండి తాగుకు బానిసై ఉన్నాడని చెప్పారు. ఈ మేరకు భార్య సుశీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆలూరు ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు.


**SANTHIRAM ENGINEERING COLLEGE (AUTONOMOUS)**
Approved by A.I.C.T.E - New Delhi:
Permanently Affiliated to JNTUA, Ananthapuramu
Accredited by NAAC "A" Grade, Accredited by NBA (ECE&CSE)
An ISO 9001:2015 Certified Institution, 2(f) & 12(B) recognition by UGC Act,1956
NH-40, NANDYAL- 518501, A.P. Ph.: 9866308475 / 9989129091

**SPOT ADMISSIONS for I - B.Tech &**
**II - B.Tech (Lateral Entry) on 09.10.2023**
A few seats are vacant in
**I - B.Tech** [ ECE, CSE , CSE (DATA SCIENCE) & CSE (AI&ML) ]
**II - B.Tech** (Lateral Entry) [EEE,ECE,CSE&CSD]
The eligible candidates are required to attend in person along with Original certificates and requisite Fee on **09.10.2023 (Monday)** at 9.30 AM. These admissions will be made as per the guidelines by the Convener, APEAPCET-2023, APECET-2023 and subject to ratification by the competent authority. Candidates admitted in Spot Admissions are not eligible for Fee Reimbursement. For more details visit www.sarcnandyal.edu.in PRINCIPAL


# ప్రజల వద్దకే వైద్య సేవలు



మాట్లాడుతున్న వైకాపా మండల అధ్యక్షులు బోరా మల్లికార్జునరెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** ప్రజల వద్దకే నిపుణులైన వైద్యాధికారులను పంపిం చి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ఎంతో గర్వించతగ్గ విషయ మని ప్యాపిలి మండల వైకాపా అధ్యక్షులు బోరా మల్లికార్జునరెడ్డి అన్నారు. ఈ సంద ర్భంగా మండల పరిధిలోని హుశేనాపురం గ్రామంలో జడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆవరణం నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండల వైకాపా అధ్యక్షులు బోరా మల్లికార్జునరెడ్డి, వైద్యాధికారు లు, ప్రజాప్రతినిధులు, వైకాపా నాయకులు, సచివాలయ కన్వీనర్లతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బోరా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలకు చేరువ కావడానికి ఇప్పటికే అనేక పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి, ప్రస్తు తం ప్రజల సంరక్షణ కోసం ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తాడేపల్లిలోని ఆయన కార్యాలయంలో ప్రారంభించడం జరిగిందని, ఈ కార్యక్రమం 45 రోజులపా టు కొనసాగుతుం దన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలందరికీ ఉచిత ఆరో గ్య పరీక్షలు, ఇంటింటికి వెళ్లి వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు చేయడం జరుగు తుందన్నారు. కావున ప్రజలు కూడా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. తహశిల్దార్ చంద్రశేఖర్‌వర్మ, ఎంఎల్ఓ పట్టా షాషావలి, ఎంపిటిసి నరసింహులు, ఈఓఆర్డి బాలకృష్ణ, హుశేనాపురం సచివాలయ కన్వీనర్ మల్లీశ్వరరెడ్డి, వైద్యాధికారులు, మండల అధికారులు, ఐసిడిఎస్ అధి కారులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, వైకాపానాయకులు, పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షా ప్రజలకు ఓ వరం



సభలో మాట్లాడుతున్న ఎ.వొ వెంకటేశ్వర్లు

**అవుకుమేజర్,న్యూస్‌:** జగనన్న ఆరోగ్య సురక్షా పేద ప్రజలకు ఒక వరం లాంటిదని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి. వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని మంగంపేట గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమాన్ని వైద్యులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలందరికీ ఇంటి వద్దకే కార్పోరేట్ వైద్యం అందించడానికై ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందిం చిందని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో లబ్ది పొందడానికి ప్రయ త్నించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు మండలం లోని అన్ని గ్రామాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

## వరసిద్ధి వినాయకుడికి పట్టు వస్త్రాలు

**మహానంది, మేజర్‌న్యూస్ :** చిత్తూరు జిల్లాలోని కాణిపాక క్షేత్రం లో వెలసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారికి మహానంది క్షేత్ర ం నుంచి పట్టు వస్త్రాలను తీసుకెళ్ళారు. అనవాయితీలో భాగంగా గురువారం ఆలయ వేదపండితుల వేదమంత్రాలతో ఈవో కాపు చంద్రశేఖర్‌రెడ్డి,చైర్మెన్ కొమ్మ మహేశ్వరరెడ్డిలు స్వామి వార్ల పట్టు వస్త్రాలను ఉత్సవంగా తీసుకెళ్ళారు. మహానంది క్షేత్రం నుంచి తీసుకెళ్లిన పట్టు వస్త్రాలకు కాణిపాక క్షేత్రంలో అధికారులు, వేద పండితులు ఘనస్వాగతం పలికారు. ప్రతి ఏడాది మాదిరిగానే వినాయకుని బ్రహ్మోత్సవాలకు స్వామి వార్ల పట్టు వస్త్రాలను తీసుకెళ్ళారు. ధర్మకర్తలు బండి హేమలత, చిన్న వీరభద్రుడు, నాగభూపాల్‌రెడ్డి, పర్యవేక్షకులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.






## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ గణేష్ నిమ జ్జన వేడుకల్లో చంద్రశేఖర్ రెడ్డి అనే యువ కుడు అదుపుతప్పి వకులా నదిలో పడి మృతి చెందడం జరిగింది. దీంతో మృతుని కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని ఆళ్ల గడ్డ గణేష్ ఉత్సవ కేంద్ర కమిటీ నిర్ణయి ంచింది. ఇందులో భాగంగా గురువారం ఆవుల భాస్కర్‌రెడ్డి సేవా సమితిలో గురువా రం జరిగిన కార్యక్రమంలో మృతుని తల్లి దండ్రులైన నరసింహారెడ్డి, లీలావతి దం పతులకు గౌరవ అధ్యక్షులు, పారిశ్రామికవేత్త టీఎంసీ వేణుగోపాల్ చేతుల మీదుగా రూ. లక్ష నగదు ఆర్థిక సాయం అందించారు. మృతుని కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు. సీనియర్ న్యాయవాదులు నీలకంటేశ్వరం, విజయ భాస్కర్ రెడ్డి, ప్రజ్ఞా నరసింహారెడ్డి, గ్యాస్ పుల్లయ్య, సోముల శ్రీనివాసరెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 61 టెట్రాప్యాకెట్ల కర్నాటక మద్యం స్వాధీనం



ముద్దాయినీ, మద్యం ప్యాకెట్లను స్వాధీనం చేస్తున్న డోన్ ఎక్సైజ్ అధికారులు

**డోన్,మేజర్‌న్యూస్‌:** డోన్ నియోజకవర్గంలోని బేతంచెర్ల మండలం, ఆర్ఎస్.రంగాపురం గ్రామం వద్ద గురువారం కర్నాటకు చెందిన 90 ఎంఎల్ పరిమాణం గల 61 టెట్రాప్యాకె ట్ల మద్యాన్ని స్వాధీనం చేసుకు న్నట్లు డోన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సెబ్ ఇన్స్పెక్టర్ జి.భీమలింగ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ అక్రమ మద్యానికి సంబందించిన ముల్లగుర్తి మధుభూ పాలుడు అనే వ్యక్తిని అరెస్ట్ చేసి విచారించగా, డోన్ పట్టణానికి చెందిన దూదేకుల దస్తగిరి, దూదేకుల షేక్షావలిలు మద్యం సరఫరా చేస్తారని తెలిపినట్లు పేర్కొన్నారు. అనంతరం ముగ్గురిపై కేసు నమోదు చేసి, పట్టుబడినముద్దాయినిడోన్ జెఎఫ్ఎంసి ముందు హాజరు పరచి,రిమాండ్‌కు తరలించామన్నారు.

## కొట్టం దగ్ధం- రూ. 50 వేలు నష్టం



దగ్ధమైన కొట్టం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణం లోని పాత ఎస్సీకాలనీలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి కొట్టం దగ్ధమైన సంఘటన గురు వారం చోటు చేసుకుంది.పాత ఎస్సీ కాలనీకి చెందిన రాజమ్మకు చెందిన కొట్టం ప్రమాదవ శాత్తూ అగ్నిప్రమాదానికి గురైంది. ప్రమాదవ శాత్తు మంటలుచెలరేగాయి.క్షణాల్లో మంటలు వేగంగా వ్యాపించి కొట్టం దగ్ధమైంది.స్థానికులు గమనించి మంటలను అదుపు చేసారు.ఈ ప్రమాదంలోఇంటిలోని వంట సామాగ్రి, నిత్య వసర వస్తువులు,తదితర వస్తుసామాగ్రి దగ్ధమై సుమారు రూ 50 వేల రూపాయల మేర ఆస్థి నష్టం సంభవించింది.విషయం తెలుసుకున్న ఆళ్ళగడ్డ అగ్నిమాపక దళం సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసారు .ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు కోరారు.

## 15 లీటర్ల నాటుసారా.. అక్రమ మద్యం స్వాధీనం

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** కోడుమూరు ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలోని వెల్దుర్తి మండలం ఎక్సైజ్ సిబ్బంది, వెల్దుర్తి పోలీసు సిబ్బంది గురువారం మండల పరిధిలోని ఎల్.తాండ, గోవర్ధనగిరి గ్రామాలలో నిర్వహించిన దాడులలో 15 లీటర్ల నాటుసారాతో పాటు, 27 టెట్రా ప్యాకెట్లు కర్నాటకు చెందిన మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఈబి, వెల్దుర్తి పోలీసులు పేర్కొన్నారు. ఈ దాడులలో ఎల్.బండ గ్రామానికి చెందిన సుగాలి రంగస్వామినాయక్, సుగాలి దాసునాయక్‌ల నుండి 15 లీటర్ల నాటుసారా, గోవర్ధనగిరి గ్రామానికి చెందిన వడ్డె మద్దిలేటి నుండి 27 ఒరిజినల్‌ఛాయిస్ 90ఎంఎల్ టెట్రాప్యాకెట్లను స్వాధీనం చేసుకొని, ముగ్గురిపై కేసు నమోదు చేసి, ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం డోన్ ఎక్సైజ్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచినట్లు తెలిపారు.

## పిఎం తాండాలో వెయ్యి లీటర్ల సారాయి ధ్వంసం



వెయ్యి లీటర్ల సారాయిని స్వాధీనం చేసుకున్న పోలీసులు

**పత్తికొండ టౌన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పత్తి కొండ డిఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వ ర్యంలో గురువారం పిఎం తాం డాలో వెయ్యి లీటర్ల నాటుసారా యిను ధ్వంసం చేసినట్లు పత్తికొ ండ అర్బన్ సిఐ మురళీ మోహన్ తెలిపారు. ఆయన మాట్లాడు తూ, పిఎం తాండాలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఇందులోభాగంగా, దాదాపు 1000 లీటర్ల సారాయి నాశనం చేసినట్లు ఆయన తెలిపారు. 40 లీటర్ల నాటుసారాయి , రికార్డులు లేని ఏడు వాహనాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సూచించారు. పత్తికొండ రూరల్ సిఐ ప్రవీణ్ కుమార్‌రెడ్డి, పత్తికొండ, తుగ్గలి ,జొన్నగిరి, మద్దికెర ఎస్.ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం.. ఎమ్మెల్యే ఆర్థర్



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే ఆర్థర్

**పాములపాడు, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరం లాంటిదని నందికొట్కూరు ఎమ్మెల్యే తోగురు ఆర్థర్ అన్నారు. ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. గురువారం ఇస్కాల గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే తోగురు ఆర్థర్ ప్రారంభించారు. అనంతరం వైద్య శిబిరాని పరిశీలించి, వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ,జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చరిత్రాత్మక ఘట్టమన్నారు.గ్రామాలకే స్పెషలిస్ట్ వైద్యులు తరలివచ్చి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం రాష్ట్రంలో మునుపేన్నడూ చూడలేదనిచెప్పారు. వ్యాధిగ్రస్తులని గుర్తించి వారికి శిబిరాలలో గుండె సంబంధిత పరీక్షలు, బీపి, షుగర్, థైరాయిడ్, కంటి పరీక్షలు ఇతర జనరల్ చెకప్‌లు చేసి వైద్య చికిత్స అందిస్తున్నారనిచెప్పారు.ఇంకా మెరుగైన వైద్యం అవసరమనుకుంటే ఆరోగ్య శ్రీ పథకం ద్వారా కార్పొరేట్ హాస్పిటల్‌కి రెఫర్ చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను చేపడుతున్న సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి అవసరంరాష్ట్రానికిఎంతోఉందన్నారు.ఈ ప్రభుత్వానికి మరొక్కసారి అవకాశమిచ్చి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రత్న రాధిక, ఎంపీడీవో గోపికృష్ణ, మండల వైద్య అధికారిని నాగలక్ష్మి దేవి, ఎంపీపీ సరోజినీ వర్జినియ, సర్పంచ్ మౌలాలి, వైసిపి నాయకులు మాలిక్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు మద్దతుగా రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తాం.. టి.జి భరత్



**కర్నూలు, మేజర్ న్యూస్ :** టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రిలే నిరాహారదీక్షలు కొనసాగిస్తామని కర్నూలు టిడిపి ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. గురువారం నగరంలోని ధర్నా చౌక్ వద్ద జరిగిన రిలే నిరాహార దీక్షలో టి.జి భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబును అరెస్టు చేశారన్నారు. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలందరూ అక్రమ అరెస్టు విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. దీంతో పాటు పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, నేతలు శేషగిరిశెట్టి, మెహబూబ్ ఖాన్, చిన్నమ్మ, సురేష్, గున్నామార్క్, విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లప్ప, టి.ఎన్.టి.యు.సినేతపెంచులయ్య, పాల్గొన్నారు.

# అందరినీ ఆరోగ్యంగా చూడడమే జగనన్న ఆరోగ్య సురక్ష

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** ప్రజలందరినీ ఆరోగ్యంగా ఉంచడమే జగనన్నఆరోగ్య సురక్ష అని సర్పంచ్ రేనాటి బాలీశ్వరరెడ్డి ,ఎంపిపి వీరభద్రుడు, జడ్పిటిసి సభ్యురాలు లక్ష్మీదేవి, మండల కన్వీనర్ కుమార్ రెడ్డిలుఅన్నారు.మండలపరిధిలోనిడి.వనిపెంటగ్రామంలోని సచివాలయంలో ఏర్పాటు చేసిన వైద్యశిభిరంను వారు ప్రారంభించారు. తహాశీల్దార్ సుభద్రమ్మ, ఎంపీడీవో మహబూబ్‌దౌలా, మండల విస్తరణ అధికారి సుదర్శన్ రావులపర్యవేక్షణలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. వైద్య శిబిరంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కౌంటర్లు ఏర్పాటు చేసి సౌకర్యాలు కల్పించారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న డి కొత్తపల్లి చెంచుగూడెం,ఓజితాండ గ్రామాల ప్రజలకు ప్రత్యేక వైద్యాధికారులు స్త్రీ వ్యాధినిపురాలు డాక్టర్ రాధిక జ్యోతి, డాక్టర్ ఏ చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ అంజలి, డాక్టర్ శివప్రసాద్ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 231 మందికి వైద్య పరీక్ష నిర్వహించారు.86 మంది పురుషులు, 145 మంది స్త్రీలు 28 మందిని మెరుగైన చికిత్స నిమిత్తం ఉన్నతాసుపత్రులకు రిఫరల్ చేయడం జరిగింది. 89 మంది ఈ కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు 175



వైద్య చికిత్సలను పరిశీలిస్తున్న అధికారులు,ప్రజా ప్రతినిధులు

మందికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించి వారికి మందులు ఇవ్వడం జరిగింది. 25 మంది గొంతు చెవి నొప్పి వ్యాధులకు చికిత్స చేయడం జరిగింది. 16 మంది స్త్రీలకు వివిధ పరీక్షలు నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు.వైసిపి మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, ఈఓఆర్‌డి సుదర్శన్ రావు,పంచాయితీ కార్యదర్శి రాజశేఖర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీలమ్మ,హెల్త్ఎడ్యుకేటర్ రత్నమ్మ, వెంకటేశ్వర్లు బాలస్వామి, సుబ్బరాయుడు, ఎంఎల్‌హెచ్‌పిలు, వైద్య,ఆరోగ్య సిబ్బంది,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్న పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు

- రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు తిరుగులేని గ్యారెంటీని జగనన్న మాత్రమే ఇవ్వగలరు.. యువనేత జయమనోజ్ రెడ్డి



వార్డులో మహిళ సమస్యలను తెలుసుకుంటున్న యువనేత

**ఆదోనిటౌన్,మేజర్‌న్యూస్:** జగనన్న పాలనలో రాష్ట్రంలోని కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఆదోని నియోజకవర్గం వైసిపిఇంచార్జ్,యువనేతజయమనోజ్ రెడ్డి అన్నారు. స్థానిక 26వ వార్డు వెంకన్నపేటలో ఆయన మున్సిపల్ చైర్ పర్సన్ శాంత, ఆ వార్డు ఇంచార్జ్ మల్లికార్జునలతో కలిసి పర్యటించారు. యువనేతకు స్థానికులు నుంచి ఘన స్వాగతం లభించింది. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న తీరును వివరిస్తూ, స్థానికుల సమస్యలు వింటూ వాటికి పరిష్కారాలను సంబంధిత అధికారులకు తెలుపుతూ ఆయన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా జయమనోజ్ రెడ్డి మాట్లాడుతూ.. జగనన్న పాలనలో ఎవరి ప్రమేయం లేకుండా పేదల ఇంటికే సంక్షేమ పథకాలుఅందజేస్తున్నారని పేర్కొన్నారు.సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థతో అవినీతి రహిత పాలనను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి దేశంలో ఒక్క జగనన్న మాత్రమేనని అన్నారు. రోజురోజుకూ కుట్ర రాజకీయాలకు పాల్పడుతూ టిడిపి, జనసేన పార్టీలు దిగజారిపోతున్నాయని విమర్శించారు.ఏపీ స్కిల్ డెవలప్మెంట్ అవినీతి కేసులో అడ్డంగా దొరికి చంద్రబాబు జైలుకు వెళ్లడంతో.. రాష్ట్రంలోనియువత,ప్రజలు టిడిపిపార్టీని ఛీదరించుకుంటున్నారని వ్యాఖ్యానించారు. ఆదరణ కోల్పోతున్న టీడీపీ వచ్చే ఎన్నికల్లో ఒంటరిగా పోటీకి దిగలేక జనసేన పార్టీపై ఆధారపడుతోందని మండిపడ్డారు. ఎంత మంది కలసి వచ్చినా వైసిపి పార్టీ విజయాన్ని ఎవ్వరూ ఆపలేరన్నారు. అయితే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు తిరుగులేని గ్యారెంటీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే అందించగలరని జయమనోజ్ రెడ్డి స్పష్టం చేశారు. మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావిస్తూ ఇచ్చిన ప్రతి హామీలను నెరవేర్చిన జగనన్న ప్రభుత్వాన్ని అలాగే నిరంతరం ప్రజల్లో ఉంటున్న ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డిలను ప్రజలందరూ రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, వైయస్సార్సీపీ ఆదోని పట్టణ అధ్యక్షులు బి. దేవా, సన్నీ, శ్రీనివాస్ రెడ్డి, ఫయాజ్, గోవిందు, మలేకర్ గోవిందు, పంపారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లా బిజెపి పార్టీ మహిళ అధ్యక్షురాలుగా బత్తిని స్వాతి



స్వాతికి నియామక పత్రం అందిస్తున్న బైరెడ్డి శబరి

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల జిల్లా బిజెపి పార్టీ మహిళ అధ్యక్షురాలు బత్తిని స్వాతిని నియమించినట్లు నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షురాలు డాక్టర్. బైరెడ్డి శభరి తెలిపారు. భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలిగా స్వాతి నియమిస్తూ నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షురాలు బైరెడ్డి శబరి నియామకపత్రంఅందజేశారు. ఈ సందర్భంగా స్వాతి మాట్లాడుతూ తన పైన నమ్మకంతో మహిళా మోర్చా అధ్యక్షురాలిగా నియమించిన జిల్లా అధ్యక్షురాలు శబరికి కృతజ్ఞతలు తెలుపుతూ రాబోయే రోజుల్లో శబరి నాయకత్వంలో అందరం కలిసి పనిచేసి మహిళల యొక్క సమస్యల పైన, మహిళా సాధికారత కొరకు మరియు మహిళా మోర్చా బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

## జనసేన జిల్లా పార్టీ ఇంచార్జ్‌ని కలిసిన ఆళ్లగడ్డ జనసేన నాయకులు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ చింత సురేష్ బాబును జనసేన అళ్లగడ్డ నియోజకవర్గ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగాకలిశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీ అళ్లగడ్డ నియోజకవర్గ స్థాయిలో గల సమస్యల పై



జిల్లా జనసేన నాయకులను కలిసిన ఆళ్లగడ్డ నాయకులు

అలాగే మండల, నియోజకవర్గ ఇంచార్జిల నియామకం వంటి వాటి పై పార్టీ అధినాయకత్వం దృష్టికి తీసుకొని వెళ్ళవలసినదిగా కోరడం జరిగిందన్నారు. జనసేన టిడిపి పొత్తులో భాగంగా టిడిపి తో కలిసి ముందుకు సాగాలని, జనసేన పార్టీ బలపితంపై చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు మాబు, హుస్సేన్, బావికాడి గుర్రప్ప, దూదేకుల బాబు, డేవిడ్, మైలేరు శ్రీరాములు, సజ్జల నాగేం ద్ర, చలివెందుల రాజారామ్, బుడ్డశెట్టి అంజి, వరద జగదీష్, అబ్దుల్లా, గంగవరం సాయి జనసేన నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయం వద్ద కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు



కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు బాబుతో నేను బాబుకి తోడపో ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం అంటూ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గురువారంనాడు కమ్మ కులస్థుల ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష నిర్వ హించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అద్యక్షులు నారా చంద్రబాబునాయుడు అరెస్టు అయినప్ప టి నుంచి రిలే నిరాహారదీక్షలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ దీక్షకు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సంఘీభావం తెల్పుతూ దీక్షలో కూర్చొని వారికి మద్దతిచ్చారు.

## రైతులు నూతన వంగడాలతో మంచి దిగుబడులు సాధించాలి

**పత్తికొండ సహాయ వ్యవసాయ సంచాలకులు మోహన్‌విజయ్‌కుమార్**



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారి మోహన్‌విజయకుమార్

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** రైతులు ప్రస్తుతం సాగుచేస్తున్న పంటలను స్వస్తి పలికి నూతన వంగడాల పై దృష్టి సారించి, తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలను దిగుబడులకు సంబందించిన పంటలను సాగుచేయాలని పత్తికొండ సహాయ వ్యవసాయ సంచాలకులు మోహన్ విజయ్‌కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని రామళ్ళకోట గ్రామంలో వేరుశనగ పొలంబడి ప్లాట్‌లో సాగు చేసిన నూతన వేరుశనగ వంగడాలయిన టిసిజిసి 1694, కదిరి ఆరు రకాలను పరిశీలించారు. అనంతరం రైతులకు నూతన వంగడాలపై అవగాహన కల్పించారు. అనంతరం రైతులకు వేరు శనగ చిరు సంచులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామళ్ళకోట గ్రామ సర్పంచ్ నిర్మల మ్మ, మండల వ్యవసాయశాఖ అధికారి ఆర్.అక్బర్‌భాష, రైతుభరోసా సిబ్బంది సాంబశివుడు, రైతులు పాల్గొన్నారు.

## 9 న రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు ప్రారంభం



రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గోనెగండ్లలో చింతలాముని, నల్లారెడ్డి స్వాముల వారి దశిమి మహోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలకు పలు ప్రాంతాల నుంచి 20 టీమ్ లు హజరయ్యాయి. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఈ పోటీలు ప్రారంభమయ్యాయి. ఎద్దుల పోటీలను తిలకించేందుకు పలు ప్రాంతాల నుంచి జనం అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఎంపీపీ నసూరుద్దీన్, సింగిల్విండో ప్రెసిడెంట్ తిరుమలరెడ్డి, మండల కో ఆప్షన్ మాజీ సభ్యులు బందేనవాజ్, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ మన్సూర్, భాస్కరెడ్డి, దొరబాబు, గోవిందు, చికెన్జ పాల్గొన్నారు.

# భారత జట్టు ప్రపంచ కప్ గెలవాలి



మాట్లాడుతున్న సిఐ రమేష్ బాబు

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** భారత జట్టు ప్రపంచ కప్ గెలవాలని, విజయ పరంపర కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నట్లు పట్టణ సీఐ రమేష్ బాబు అన్నారు. గురువారం ఆర్ఆర్ క్రికెట్ అకాడమీ నిర్వాహకులు డాక్టర్ ఏవి రామసుబ్రహ్మణ్యం, వినోద్, వంశి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఐ రమేష్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం సిఐ రమేష్ బాబు మాట్లాడుతూ ఈ సంవత్సరంలో జరిగే ప్రపంచ క్రికెట్ కప్ లో భారత జట్టు కప్ గెలవాలని విజయ పరంపర కొనసాగించాలని తామ కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్ గోపాల్ రెడ్డి, న్యాయవాది సుబ్బారెడ్డి, ఇన్నర్ వీల్ మాజీ అధ్యక్షులుకృష్ణవేణి ప్రియ, రోటరీ మాజీ అధ్యక్షులు హరీష్ బాబు, శబరిష్ సత్యం, పిఈటి ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు రాఘవయ్య, అమీర్ భాష పాల్గొన్నారు.

# వైకాపాకు తగిన గుణపాఠం తప్పదు

**డోన్ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ధర్మారం మన్నె సుబ్బారెడ్డి**



దీక్షలో కూర్చున్న హెచ్.కొట్టాల గ్రామ మహిళలు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** రాష్ట్రంలో వైయస్ఆర్‌సిపికి రాబోయే రోజులలో తగిన గుణపాఠం తప్పదని డోన్ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ధర్మారం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా తలపెట్టిన రిలే నిరాహారదీక్ష గురువారం నాటికి 23వ రోజుకు చేరుకుంది. రిలే నిరాహార దీక్షలో బేతంచర్ల మండలం, హెచ్.కొట్టాల గ్రామ మహిళలు కూర్చున్నారు. అనంతరం సాయంత్రం ధర్మారం మన్నె సుబ్బారెడ్డి సతీమణి ధర్మారం మన్నె మల్లీశ్వరమ్మ మహిళలకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ దీక్షకు డోన్ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ధర్మారం మన్నె సుబ్బారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణలు సంఘీబావం తెలిపారు. దీక్షలో కూర్చున్న వారిలో నాగమణి, జ్యోతి, లక్ష్మిదేవి, నారాయణమ్మ, గీతమ్మ, ప్రమీల, నాగలక్ష్మమ్మ, రమాదేవి, పుల్లమ్మ, నీలవతి, దేవమ్మ, లక్ష్మిదేవి, సుజాత, నాగరాణి, పుష్పవతి, మాధవి, పార్వతి, రాధ, రక్మిణీ, అనురాధలు ఉన్నారు. దీక్షక సంఘీబావం తెలిపిన వారిలో నంద్యాల జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు పోలూరు వెంకటేశ్వరరెడ్డి, నాయకులు పద్మావతమ్మ, సలీంద్ర శ్రీనివాసులుయాదవ్, గండికోట రామసుబ్బయ్య, యువ నాయకులు ధర్మారం మన్నె గౌతమ్‌రెడ్డి, మహమ్మద్‌రఫి, గోవిందు, గోవిందరెడ్డి, యోగేంద్రబాబు, మహేష్ ఉన్నారు.

# పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్థర్

**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని ఇస్కాల గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో గురువారం నందికొట్కూరు ఎమ్మెల్యే తోగురు ఆర్థర్ తనిఖీ చేశారు. విద్యార్థు లకు చదువు ఎలా చెబుతున్నారు అని విద్యార్థులు ప్రశ్నించి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకము గురించి పాఠశాలకు సౌకర్యాల పై ఎమ్మెల్యే ఉపాధ్యాయులను అడిగి తెలు సుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎమ్మార్వో రత్న రాధిక, ఎంపీడీవో గోపికృష్ణ, ఎస్సై అశోక్, గ్రామ సర్పంచ్ మౌలాలి వైసిపి నాయకులు ఉన్నారు.

# ఎల్లార్తి దర్గాలో కోట్ల సుజాతమ్మ ప్రార్థన



ఎల్లార్తిలో శేక్షావలి తాతను ప్రార్థిస్తున్న టీడీపీ ఇన్‌చార్జీ కోట్ల సుజాతమ్మ

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే విడుదల కావాలని టీడీపీ ఆలూరు తాలూక ఇన్‌చార్జీ కోట్ల సుజాతమ్మ మండల పరిధిలోని ఎల్లార్తి శేక్షావలి, షాషవలి తాతల దర్గాలో ప్రత్యేకంగా పూజలు చెయించి ప్రార్థన చేశారు. ప్రభుత్వం ఆక్రమ ఆరెస్టు చెయడం తగదన్నారు. ఈ సందర్బంగా ఆలూరు సర్పంచ్ భర్త బెంగళూ రు కిషోర్ 200 మంది ఆనాదలకు బెడ్ షీట్‌లను పంపిణి చేశారు. ఈ కార్యాక్రమంలో పార్టీ నాయకులు,కార్యాకర్తలు పాల్గొన్నారు.

# రాయితీపై అవగాహన కార్యక్రమానికి హాజరుకండి..డాక్టర్ స్వాతి

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్‌లో భాగంగా 50శాతంతో కూడిన రాయితీలు(గరిష్టంగా రూ.50లక్షల వరకు రాయితీ) ఇస్తూ, గొర్రెలు, కోళ్లు, పందుల పెంపకం చేపట్టుటకు ప్రభుత్వం రాయితీ ఇస్తుందని, ఈ పథకం గురించి అన్ని వివరాలు తెలియజేసేందుకు ఈనెల 7వ తేది శనివారం, పెద్దపాడు రోడ్డులోని పుష్పరాజ్ ఫంక్షన్ హాల్ నందు ఉదయం 10:30 గంటలకు జిల్లా సమావేశం నిర్వహించడం జరిగిందని, కావున అసక్తి ఉన్న వారు ఈ సమావేశానికి హజరుకావాలని డాక్టర్ స్వాతి గురువారం ఒక ప్రటకనలో పేర్కొన్నారు.

# ఎం.బి.బి.ఎస్ సీటు సాధించిన సమ్రీన్‌ను సన్మానించిన ఎంపీజే

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని మునెప్ప నగర్ కాలనీకి చెందిన సమ్రీన్ ఎం.బీ.బీ.ఎస్ సీటు సాధించడం సంతోషకరమని మూమెంట్ ఫర్ పీస్ జస్టిస్ సంస్థ రాష్ట్ర కార్యదర్శి, లాల్ కట్ ఖాదిర్, జమాత్ ఈ హిందూ టౌన్ ప్రెసిడెంట్ చాంద్ బాషా, మరియు గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (జి ఐ ఓ) ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ జుబి జీనత్ లు పేర్కొన్నారు. గురువారం సమ్రీన్‌ను వారుసన్మానించారు. ఎస్ మహబూబ్ బాషా, నివాస గృహంలోవారి ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య సేవలు చేసుకొనే అదృష్టం దొరకడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సమాజంలో ఏ వ్యక్తికైనా ఆరోగ్యం తర్వాతే అన్ని వృత్తులన్నారు. అందుకే ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. ఎంత ధనవంతుడు కైనా ఆరోగ్యం సహకరించకపోతే, ఏమి చేసుకోలేనినిస్సహాయకుడు అవుతారన్నారు. కాబట్టి వైద్య వృత్తి ఏ వ్యక్తికైనా తప్పనిసరి అన్నారు. కాబట్టి ప్రతి విద్యార్థులు విద్యార్థి దశలో ఉన్నత స్థాయికి వెళ్లే విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కాబట్టి మా సంస్థ ద్వారా నైపుణ్యతను బట్టి, వారికి మంచి అవగాహన కల్పించి, సమాజంలో మహిళల ముందుకు వెళ్లడానికి , ధైర్యాన్నిచ్చి కులాలకు అతీతంగా సన్మానించడం జరుగుతుందన్నారు. అనంతరం వారు ఆణిముత్యం షేక్ .సమ్రిన్‌ను శాలువాతో సన్మానించి, ముస్లిం



సమ్రీన్ ను సన్మానిస్తున్న దృశ్యం

ల పవిత్రగ్రంథంఅయినటువంటిదివ్య ఖురాన్ తెలుగు అనువాదంను, ప్రవక్త ప్రవచనాల నిఘంటువును, ఆమెకుఅందజేశారు. అదేవిధంగా తల్లి షహనాజ్ బేగం తండ్రి షేక్. మహబూబ్ బాషా రేషన్ డీలర్‌ను, బాబాయ్ రషీద్ అడ్వకేట్ పేద ప్రజల న్యాయ పోరాటాలను వారు అభినందించారు.

# ఓట్ల తొలగింపుపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన మాజీ ఎమ్మెల్యే బీసీ

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి బనగానపల్లె నియోజకవర్గంలోని పట్టణానికి సంబంధించిన ఓటర్ల తొలగింపుపై నంద్యాల జిల్లా కలెక్టర్‌కు గురువారంనాడు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ నాయకుడు సానుభూతి పరులకు సంబంధించిన ఓట్లను వైసీపీ నాయకులు తొలగిస్తున్నారని ఆరోపించారు. సదరు వ్యక్తులు బ్రతికి ఉన్నా కూడా చనిపోయినట్లుగా నమోదు చేసి వారి ఓట్లను తొలగించడం జరుగుతోందని ఆయన అన్నారు. బనగానపల్లె నియోజకవర్గంలో ఓట్ల తొలగింపుపై ఆయన పలు ఆరోపణలను చేశారు. వీటన్నింటి వెనుక వైసీపీ నాయకులు ఉన్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని తొలగించిన ఓట్లను పునఃరుద్ధరించాలని వారు కోరారు. ఈ



కలెక్టర్‌కు అందించిన వినతిపత్రాన్ని చూపుతున్న మాజీ ఎమ్మెల్యే బీసీ

కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# చంద్రన్న ఆరోగ్యంతో చల్లగా ఉండాలి..

**- దేవాలయంలో 101 టెంకాయలు కొట్టిన టీడీపీ నాయకులు**



స్వామి దేవాలయంలో 101 టెంకాయలు కొడుతున్న మాజీ ఎమ్మెల్యే బీవీ, టీడీపీ నాయకులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** మాజీ సీఎం చంద్రబాబుకు కోర్టు వెంటనే బెయిల్ ఇవ్వాలని ఆయన ఆరోగ్యం బాగుండాలని కోరుతూ గురువారం గోనెగండ్లలోని చింతలాముని నల్లారెడ్డి స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యేబీవీ జయనాగేశ్వరరెడ్డి, మండల టీడీపీ నాయకులు 101 టెంకాలయలు కొట్టారు. దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్బంగా మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ అక్రమ అరెస్టు ను ఖండిస్తున్నమని నీతికి న్యాయంకు జగన్పాలనలో స్థానం లేదని వారన్నారు. టీడీపీ కార్యకర్తలు జనసేన కార్యకర్తలు ఏక తాటిపై నిలచి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను ఎండకడతామన్నారు. వైసీపీకి ఓటమి భయం పట్టుకుంది. అందుచేతనే న్యాయానికి నిల మదువెత్తు రూపమైన చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చివేశారన్నారు. అక్రమంగా చంద్రబాబును జైల్లో పెట్టినంత మాత్రనా నిజం నిప్పులాంటిదని ఎప్పుడైన బయటకు రాక తప్పదని కడిగిన ముత్యంలా మెరుస్తు చంద్రబాబు నాయుడు భయటకు వస్తాడని ఆయన అన్నారు. అక్రమంగా చంద్రబాబును అరెస్టు చేయించిన సీఎం జగన్ తప్పు పని చేశాడు. ఇందుకు తగిన గుణపాఠం చెప్పేందుకు ఏపీ ప్రజలు ఎదురు చూస్తున్నారని వారన్నారు. చంద్రబాబు విడుదల అయ్యేవరకు పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నజీరాహెబ్, తిరుపతయ్యనాయుడు, సర్పంచ్ హైమావతి, అడ్వకేట్ చంద్రశేఖర్, చిన్ననేలటూరు నాగన్న, నూరహ్మద్, భారతం రహంతుల్లా, కొత్తింటి పక్రుద్దీన్, జనసేన నాయకులు జానీ, బాషా, ఎన్ఎన్ మాబువలి. గాజులదిన్నె రాముడు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదోనిలో కొనసాగుతున్న టిడిపి నిరసన దీక్షలు

● రిలే నిరాహార దీక్షకు గీత కార్మికుల సంఘీభావం



ఆదోనిలో టిడిపి రిలే నిరాహార దీక్ష దృశ్యం

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆదోని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యేమీనాక్షినాయుడు ఆధ్వర్యంలో టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, టిడిపి శ్రేణులతో కలిసి చంద్రబాబుకు మద్దతుగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం 23వ రోజూ కొనసాగాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు మాట్లాడుతూ..రాష్ట్రంలో అమలవుతున్న సైకో రాజ్యాంగం పోవాలని, డాక్టర్ అంబేద్కర్ ఈ దేశానికి ప్రసాదించిన ప్రజాస్వామ్య రాజ్యాంగం అమలు కావాలని ఆకాంక్షించారు. నిరంకుశ ప్రభుత్వం పోవాలని, సైకిల్ అధికారంలోకి రావాలని నినాదాలు చేశారు. ఈ దీక్షకు ఆదోని నియోజకవర్గ గీత కార్మికులు(ఈడిగ గౌడ కులస్తులు) కల్లు ముంతలలో ఈత చెట్టు కొమ్మలతో.. చంద్రబాబుకు మద్దతుగా ఐయామ్ విత్ సీబీఎన్ అంటూ వారు సంఘీభావంతెలిపారు. గీత కార్మికులు దీక్షలో కూర్చున్నవారిలో.. జాలమంచి రామాంజనేయులు, జాలమంచి శరణప్ప, జాలమంచి ఆంజనేయులు, మంత్రికి గిడ్డయ్య, రామరాజు, మంత్రికి పెద్ద గిడ్డయ్య, నాగేంద్ర, దొడ్డనగేరి వెంకటేష్, వందగల్లు వెంకటేష్, ఆదోనిరవి, విరుపాపురం ఈడిగ ఆంజనేయ, పెద్దహరివణం లింగన్న తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామస్వామి, లక్ష్మీనారాయణ, శివప్ప, మాజీ కౌన్సిలర్లు బాలాజీ, నరసింహులు, బ్రహ్మ, వీరేష్, మల్లికార్జున, రంగన్న, జగదీష్, కృష్ణారెడ్డి, లింగన్న గౌడ్, ఈవీ రాముడు, విరుపాక్షి, జై కుమార్, వల్లమన్న, రాఘవేంద్ర, బసవరాజు, సుధాకర్, నాగరాజు, ప్రహల్లాద రెడ్డి, గోపాల్, సదుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ధృవీకరణ పత్రాలు పరిశీలన

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్యావిభాగంలో సహిత విద్యావనరుల ఉపాధ్యాయుడు పోస్టులకు 279మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తులను గురువారం పరిశీలించారు. మొత్తం 66మంది అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించినట్లు ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్షా అదనపు పథక సమన్వయకర్త వేణుగోపాల్ తెలిపారు. మిగిలిన అభ్యర్థుల ధృవీకరణ పత్రాలను రెండురోజులపాటు పరిశీలిస్తామన్నారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే అభ్యర్థులు రాతపూర్వకంగా తగిన ఆధారాధాలతో సమగ్ర శిక్ష జిల్లా కార్యాలయంలో ఫిర్యాదు చేయాలన్నారు.



ధృవీకరణ పత్రాలను పరిశీలిస్తున్న దృశ్యం

సూర్య

శుక్రవారం | 06 అక్టోబర్ 2023

### ఆధునిక యుగంలో
# కంప్యూటర్ విభాగంలో ఎన్నో మార్పులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రస్తుత ఆధునిక యుగంలో కంప్యూటర్ విభాగంలో ఎన్నో మార్పులు జరుగుతున్నాయని అందుకు అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అందుకు దోహదపడే ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదని డాక్టర్ రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ విభాగం ఆధ్వర్యంలో పాత్‌వే టు సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీపై సెమినార్‌ను నిర్వహించారు. ఈకార్యక్రమం కళాశాల అధ్యక్షులు డాక్టర్ రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించగా అమెరికాలోని చికాగో సీనియర్ ఐటీ సలహాదారుడు, టెక్ లీడ్‌గా పనిచేస్తున్న చాటకొండ సురేష్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కంప్యూటర్‌లో విద్యార్థులు తమ నైపుణ్యాలు పెంపొందించుకోవాలని అందుకు దోహదపడే ఇటువంటి కార్యక్రమంను నిర్వహించడానికి జరుగుతున్నదని తెలిపారు. సాఫ్ట్‌వేర్ పరిశ్రమలో నిరంతర అభ్యాసం అవసరం అని అభివృద్ధి చెందుతున్నదని కొత్త సాధనాలు, కొత్త కంప్యూటర్ భాషలు అభివృద్ధి చెందుతున్నప్పుడు వాటిపై పట్టు సాధించాలన్నారు. చాటకొండ సురేష్‌బాబు మాట్లాడుతూ మొట్టమొదట కంప్యూటర్ సైన్స్‌లో బలమైన పునాది కీలకం అని డేటా స్ట్రక్చర్, ప్రోగ్రామింగ్ భాషలను అర్థం చేసుకోవడం



సెమినార్‌లో మాట్లాడుతున్న డాక్టర్ రామకృష్ణారెడ్డి

విజయవంతమైన సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ కెరీర్‌ను నిర్మించే పునాదిని ఏర్పర్చుస్తుందన్నారు. సాంకేతిక అంశాల్లో మాత్రమే నైపుణ్యం ఉంటే సరిపోదని, సమస్య పరిష్కారం, సృజనాత్మకత, పట్టుదల, కమ్యూనికేషన్ స్కిల్స్ ముఖ్యమైనవని అన్నారు. ప్రిన్సిపాల్ సుబ్బయ్య మాట్లాడుతూ కేవలం తరగతి గదిలో అధ్యాపకులు చెప్పే పాఠాలే కాకుండా బయట ప్రపంచంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు వారి ప్రతిభను చాటాలని పిలుపునిచ్చారు. కళాశాల మేనేజర్ ప్రగతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కమ్యూనికేషన్, అనలిటికల్ స్కిల్స్‌ను ఎలా పెంచుకోవాలో, కంపెనికి అవసరమైన నైపుణ్యాలను ఎలా వృద్ధి చేసుకోవాలో తెలిపారు. అనంతరం చాటకొండ సురేష్‌ను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో కంప్యూటర్ విభాగపు అధిపతి కుమార్, అధ్యాపకులు సంపత్‌కుమార్, శ్రీనివాసులు, ప్రత్యూష, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### – కర్నూలు జిల్లా కలెక్టర్ జి.సృజన


టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** నాడు-నేడుకు సంబంధించి పెండింగ్‌లో ఉనన టాయ్‌లెట్, కిచెన్‌షెడ్లు, అదనపు తరగతి గదుల నిర్మాణాలను త్వరిగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధింత ఏజెన్సీలకు జిల్లా కలెక్టర్ జి.సృజన టెలీకాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. గురువారం జిల్లా అధికారులు, మండల స్పెషలాఫీసర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులతో రీ సర్వే, నాడు-నేడు, హౌసింగ్ తదితర అంశాలపై కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న నాడు-నేడు పనులను త్వరిగతిన పూర్తి చేయాలన్నారు. రీ సర్వేకు సంబంధించి కరెక్షన్స్ తహసీల్దార్, ఆర్డీవో స్థాయిలో సమగ్రంగా పరిశీలించి జేసీ లాగిన్‌కు పంపాలని ఆదేశించారు. జేసీ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ మూడు డివిజన్‌లో ఖచ్చితంగా డేటా ప్రాసెసింగ్ సెంటర్‌ఏర్పాటు చేసుకోవాలని, డేటా ప్రాసెసింగ్ సెంటర్ నందు ఉన టీమ్ ఏ విధంగా పనిచేస్తున్నారని, అప్పుడప్పుడు రీ సర్వే డీటీ, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే, మండల సర్వేయర్ తనిఖీ చేయాలన్నారు. టెలీ కాన్ఫరెన్స్‌లో సర్వశిక్ష అభియాన్ పీవో వేణుగోపాల్, ఇన్‌చార్జి హౌసింగ్ పీడీ సిద్దలింగమూర్తి, డీఎంహెచ్‌వో రామగిడ్డయ్య, జిల్లా పరిషత్ సీఈవో నాసరరెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థుల కోసం డైనింగ్ హాల్ ఏర్పాటు


విద్యార్థుల కోసం నిర్మించిన డైనింగ్ హాల్

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పగిడిరాయి గ్రామంలోని జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం డైనింగ్ హాల్‌ను ఆస్ట్రేలియాకు చెందిన జియో మైసూర్ ప్రైవేట్ లిమిటెడ్ ఇండియా సంస్థ నిర్మించింది. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వేడుకల్లో పాల్గొన్న సంస్థను విద్యార్థుల కోసం డైనింగ్ హాల్ నిర్మించాలని ఉపాధ్యాయులు కోరారు. దీంతో ఆ సంస్థ చైర్మన్ ఛార్లెస్, ఎండీ హనుమాన్ ప్రసాద్, సంస్థ ప్రతినిధులు హరిక్రిష్ణలు విద్యార్థులకు అవసరమైన డైనింగ్‌హాల్‌ను నిర్మించారు. ఈ సందర్భంగా పాఠశాల స్థలదాత ఈశ్వర్‌రెడ్డి సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడిగా బతుకన్న

### – జిల్లా సెక్రటరీగా బొగ్గుల పరమేష్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షునిగా బతుకున్న, సెక్రటరీగా బొగ్గుల పరమేష్ ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం నగరంలోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తెచ్చేందుకు శక్తివంచన లేకుండా కషఉ చేత్తామన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌కు మంచి రోజులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు బొగ్గుల జోసెఫ్, ఆనందం, మహేష్, జేమ్స్, నరసింహులు, నాగరాజు పాల్గొన్నారు.

# పాఠశాలకు ఇన్వర్టర్ విరాళం

**కృష్ణగిరి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన కృష్ణగిరి గ్రామానికి చెందిన హమీద్ అనే వ్యక్తి రూ.18 వేలను వెచ్చించి ఇన్వర్టర్ ను కొనుగోలు చేసి స్థానిక పాఠశాలకు విరాళం గా అందజేశారు. కృష్ణగిరి కస్తూర్బా పాఠశాలకు ఈ విరాళన్ని అందించారు.

# ఈరన్నస్వామివారి రాజగోపుర నిర్మాణానికి విరాళం అందజేత


విరాళం అందజేస్తున్న భక్తులు

**కౌతాళం, మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్నస్వామి వారి రాజగోపురం నిర్మాణానికి సింధనూరు వాస్తవ్యులు పి.నాగశంకర్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులు రూ.60,001 విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు స్వామివారి దర్శనం, స్వామివారి శేష వస్త్రము, లడ్డూ, ప్రసాదాలు, ఆశీర్వాదాలు కల్పించి, బాండు పేపర్, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ స్వామివారి రాజగోపురం నిర్మాణానికి విరాళం అందజేయాలని మొక్కుకోవడం జరిగిందని, ఇందులో భాగంగానే అందజేసినట్లు చెప్పారు. మున్ముందు కూడా స్వామివారి ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సీనియర్ అసిస్టెంట్ రామలింగారెడ్డి, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# పాదయాత్ర బాధితున్ని పరామర్శించిన టీడీపీ నాయకులు


బాధితున్ని పరామర్శిస్తున్న టీడీపీ నాయకులు

**బండిఆత్మకూరు రూరల్, మేజర్‌న్యూస్ :** చంద్రబాబుకు తోడుగా నేను కార్యక్రమంలో భాగంగా బండిఆత్మకూరు మండలానికి చెందిన చింతల నారాయణ పాదయాత్రను వినుకొండ దగ్గర కొందరు యువకులు గాయపరచడంతో అతన్ని పరామర్శించడానికి మండల టీడీపీ జాకీర్ ఖాన్, బుగ్గ రాముడు, కొరకంచి శంకర్‌లు పరామర్శించారు. వినుకొండలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చింతల నారాయణను ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. బాధితుడు మండల టీడీపీ నాయకులతో మాట్లాడుతూ పాదయాత్ర చేస్తుండగా కొందరు యువకులు అసభ్యపదజాలతో దూషించారని, చెట్టు క్రింద సేద తీరుతుంటే అక్కడ దాడికి దిగారని అక్కడి టీడీపీ నాయకులు స్పందించి ఆసుపత్రికి తీసుకెళ్ళారని తెలిపారు. చంద్రబాబు నాయుడు సతీమణి ఫోన్‌లో పరామర్శించారని, ఆందోళన చెందవద్దని ధైర్యం చెప్పారని, శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి భరోసా కల్పించారని ఆయన అన్నారు. తాను కోలుకున్న తర్వాత మళ్లీ పాదయాత్రను ప్రారంభించి చంద్రబాబు నాయుడుకు తన మద్దతు తెలుపుతానని, రాష్ట్రంలో రాక్షస పాలన జరుగుతుందన్నారు. టీడీపీ నాయకులు బుగ్గ రాముడు, జాకీర్ ఖాన్ తెలిపారు. వీరితోపాటు తాటికొండ మహేశ్, లింగారెడ్డి, హుసేన్ బాష, శివుడు బాధితున్ని పరామర్శించారు.

# ఐదో విడత ప్రభుత్వ ఐటీఐలో ప్రవేశాలు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల ప్రభుత్వ ఐటీఐలో 2023-24 విద్యాసంవత్సరంనకు ఐదో విడత అడ్మిషన్లు కొరకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 7వ తేదీ మధ్యాహ్నం లోపు ఐటీఐ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తు ప్రింట్ తీసుకుని ఒరిజనల్ సర్టిఫికెట్స్‌తో ఈనెల 8వ తేదీ లోపు నంద్యాల ప్రభుత్వ ఐటీఐలో వెరిఫికేషన్ చేయించుకోవాలని లేకుంటే మెరిట్ జాబితాలో అభ్యర్థుల పేర్లు పొందుపరచన్నారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులందరూ ఒరిజినల్ సర్టిఫికట్స్‌తో 9వ తేదీ ఉదయం 10గంటలకు నంద్యాల ప్రభుత్వ ఐటీఐలో జరిగే కౌన్సిలింగ్‌కు హాజరుకావాలన్నారు.

ఒక సంవత్సరం, రెండు సంవత్సరాల కోర్సులు మెకానిక్ డీజిల్, డ్రాఫ్ట్‌మెన్ సివిల్, వెల్డర్, ఎలక్ట్రీషియన్ , ఫిట్టర్, రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండీషన్ కోర్సులు ఉంటాయని తెలిపారు. పదవ తరగతి పాస్, ఫెయిల్ అయిన అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్దినియోగం చేసుకోవాలన్నారు.

# రూపాయి ఖర్చు లేకుండా ఇంటింటికి ఆరోగ్యం : ఎంపీడీవో


జగనన్న ఆరోగ్య సురక్షను పరిశీలిస్తున్న ఎంపీడీవో

**గడివేముల, మేజర్‌న్యూస్ :** రూపాయి ఖర్చు లేకుండా ప్రతి కుటుంబానికి సంపూర్ణ వైద్యం అందించాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎంపీడీవో శివ మల్లేశ్వరప్ప అన్నారు. గురువారం మండలంలోని కొర్రపోలూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలందరికి ఏడు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులనుఅందజేశారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో కంటి సమస్యలతో బాధపడే వారు గుండె సమస్య ఉన్న వారికి రోగులకు చికిత్స నిర్వహించారు. జగన న్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 305 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఎంపీడీవో శివ మల్లేశ్వరప్ప తెలిపారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు ఏర్పాటు చేసిన పౌష్టిక ఆహర స్టాల్స్‌ను ఎంపీడీవో, సర్పంచ్ మూలింటి మాలిక్ బాష లు పరిశీలించారు. చికిత్స కొరకు వచ్చిన రోగుల కొరకు అంగన్‌వాడీ టీచర్లు అందించి తయారు చేసిన పౌష్టిక ఆహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు కళావతి, విజయలక్ష్మి, వసంత లక్ష్మి, రాములమ్మ, చెన్నమ్మ, పుష్ప సోమేశ్వరీ, సుశీల, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటరీలు పాల్గొన్నారు.

### కార్డెన్‌సెర్చ్‌లో 2500 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం,
# 65 లీటర్ల నాటుసారా స్వాధీనం
### నల్లప్ప, ఉలిందకొండ ఎస్సై



**కల్లూరు, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా, కల్లూరు మండలం, ఉల్లిందకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ ఉత్తర్వుల మేరకు గురువారం కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు ఉల్లిందకొండ ఎస్సై నల్లప్ప పేర్కొన్నారు.ఎస్సై తెలిపిన వివరాలు... కర్నూలు డిఎస్పీ ఆధ్వర్యంలో కొల్లంపల్లి తాండ,ఓబుళాపురం తాండ గ్రామాలలో నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా గ్రామంలో నాటు సారా తయారీదారుల ఇళ్లలో తనిఖీలు నిర్వహించి,గ్రామ సమీపంలో వున్న నాటు సారా తయారీ బట్టీలపై దాడులు నిర్వహించి, సుమారు 2500 లీటర్ల బెల్లంఊట ధ్వంసం చేయడంతో పాటు, సుమారు 65లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అనంతరం గ్రామంలో డిఎస్పీ గ్రామసభ నిర్వహించి, భవిష్యత్తులో నాటుసారా తయారు చేస్తే వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ గ్రామంలో అందరూ శాంతియుత వాతావరణంలో జీవనం చేయాలని, ఏ రకంగానూ గొడవలు చేయకుండా జాగ్రత్తగా ఉండాలని, సాధారణ ఎన్నికలు సమీపిస్తున్నందున మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు రూరల్ సిఐ వి. కిరణ్ కుమార్ రెడ్డి,కర్నూలు తాలూకా సిఐ శ్రీరామ్,ఓర్వకల్,నాగలాపురం,ఫోర్త్ టౌన్,టూటౌన్,కర్నూల్ తాలూకా ఎస్సై లు,సెబ్ ఎస్సై ప్రసాదరావు,60మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నీతి నిజాయితీకి సంకెళ్లా...

**మాజీ ఎంఎల్ఏ కోట్ల సుజాతమ్మ..**

**రాష్ట్రాభివృద్ధి కోసం పాటుపడే చంద్రబాబుపై అక్రమ కేసులు**



తెదేపా నాయకుల దీక్షను విరమింప చేస్తున్న కోట్ల సుజాతమ్మ..

**ఆలూరు, మేజర్‌న్యూస్ :** నీతి నిజాయతికి మారుపేరైన తెదేపా అధినేత చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేసి సంకెళ్లు వేసిన వైసిపి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారని ఆలూరు టిడిపి ఇంచార్జి మాజీ ఎంఎల్ఏ కోట్ల సుజాతమ్మ అన్నారు. గురువారం ఆలూరులో 25వ రోజు చేపట్టిన రిలే దీక్షలో వారు పాల్గొన్నారు. ఈసందర్బంగా తెదేపా నాయకులు అంబెద్కర్ సర్కిల్ ముందు నిజాయతికి సంకెళ్లా అంటూ చేతులకు సంకెళ్లు వేసుకొని నిరసన చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో మచ్చలేని నాయకుడిగా ఉన్న చంద్రబాబుపై అవినీతి ముద్రవేసి అతనికి సంకెళ్లు వేశారని కాని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అనంతరం రిలేదీక్షలు చేపట్టిన నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపచేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు నారాయణరెడ్డి, పాల్‌రెడ్డి, సర్పంచ్ యల్లప్ప, మోహన్‌రాజ్, దేవేంద్ర, ఎంపిటిసి తంగరడోన నరసన్న, మండల కన్వీనర్ అశోక్ యదవ్, రఘురెడ్డి, భాస్కర్, బెంగుళూర్ కిషోర్, నరసప్ప, దేవేంద్ర, నారాయణ, రామాంజినేయులు, ✓ వారిరెడ్డి, గోపాల్, అంజి, రాముయాదవ్, జగన్, నాగరాజు, అంజినేయులు, కొమ్ము రామాంజినేయులు, కుమార్, వెంకటేష్ దానప్ప, ఉశేనప్ప, బెట్టింగ్ రాజులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి జగనన్న ఆరోగ్య సురక్ష భరోసా : శ్రీదేవమ్మ



ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** ప్రజారోగ్యానికి రక్ష కల్పించడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. గురువారం పెండేకల్లు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గంలో జోరుగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. అందువల్లప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆమె ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు డాక్టర్ ప్రతిమ, సింగిల్‌విండో అధ్యక్షులు అట్లా గోపాల్‌రెడ్డి, సర్పంచ్ లీలావతి, ఎంపీటీసీ పెద్ద రంగన్న, సచివాలయ కన్వీనర్ అట్లా బసిరెడ్డి, గంగన్న, ఫీల్డ్ అసిస్టెంట్ దివాకర్‌రెడ్డి ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరికీ డాక్టర్లు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సావిత్రి, ఆర్ఐ సుధాకర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అంకాలప్ప, వీఆర్వో వెంకటరాముడు, వైసీపీ నాయకులు నాగభూషణ్‌రెడ్డి, రాంకొండ సుధాకర్‌రెడ్డి, మారెళ్ళ విష్ణువర్ధన్‌రెడ్డి, శభాష్‌పురం రాఘవరెడ్డి పాల్గొన్నారు.

## జీ తెలుగులో 8న

# తెలుగు మీడియా హైస్కూల్ సీరియల్

**– అక్టోబర్ 9న జాబిల్లి కోసం ఆకాశమల్లే సీరియల్ ప్రారంభం**




జాబిల్లి కోసం ఆకాశమల్లే సీరియల్ లోగో

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** జీ తెలుగులో ఇదివరకెన్నడూ లేని విధంగా సరికొత్త కాన్సెప్ట్ టెలివిజన్ రంగంలో విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుట్టబోతోంది. తెలుగుభాష, సంస్కృతి సంప్రదాయాలను బోధిస్తూనే కడుపుబ్బా నవ్వించేందుకు తెలుగు మీడియం ఐస్కూల్ అనే విభిన్నమైన నాన్ ఫిక్షపోషోతో మీ ముందుకు రాబోతోంది. అంతేకాదు పుట్టకతోనే కష్టాల పాలైన ఓ యువరాణి కథతో జాబిల్లి కోసం ఆకాశమల్లే అనే సరికొత్త సీరియల్‌ని కూడా అందిస్తోంది. బాలీవుడ్ బ్యూటీ సన్నీలియోన్ ముఖ్యఅతిథిగా ప్రారంభం కానున్న తెలుగు మీడియం ఐస్కూల్ అక్టోబర్ 8వ నుంచి ప్రతి ఆదివారం రాత్రి 9గంటలకు, అదేవిధంగా జాబిల్లి కోసం ఆకాశమల్లే అక్టోబర్ 9 నుంచి సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 2గంటలకు మీ జీ తెలుగులో ప్రాంభం కానుంది. తెలుగు మీడియం ఐస్కూల్ షో ఒక వినూత్నమైన కాన్సెప్ట్ రాబోతోంది. ఇందులో 8మంది తెలుగు మెంటర్స్, తెలుగుభాషపై ఏ మత్రం అవగాహన లేని 8మంది విదేశీ పోటీదారులకు తెలుగుభాషను బోధించే కార్యక్రమం. ఎనర్జిటిక్ యాంకర్ రవి, పండు బాబాయ్, అబ్బాయిలుగా గ్రాండ్ ఎంట్రీ ఇవ్వడంతో ప్రారంభమయ్యే లాంచ్ ఎపిపోడ్ బాలీవుడ్ బ్యూటీ సన్నీలియోన్ సెన్సేషనల్ ఎంట్రీతో అందరినీ మంత్రముగ్ధుల్ని చేస్తుంది.

## జగనన్న ఆరోగ్య సురక్షను

# సద్వినియోగం చేసుకోండి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఉద్ధేశ్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో శివనాగప్రసాద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని నన్నూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో హాజరై మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వైద్యులు ఇంటింటికి వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయడం జరుగుతుందని, అలాగే ప్రతి గ్రామంలో ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 ఓంకార్‌యాదవ్, వైద్యాధికారులు, నన్నూరు సచివాలయం పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# కక్ష సాధింపు రాజకీయాలు చేస్తే సహించేది లేదు

**బాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ 23వ రోజు కొనసాగిన రిలే దీక్షలు**



దీక్ష శిబిరం వద్ద మాట్లాడుతున్న టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త రామలింగారెడ్డి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో చంద్రబాబు, నారాలోకేష్‌లను ఎదుర్కొలేక బాబును అక్రమంగా అరెస్టు చేయించి కక్ష్యసాధింపు రాజకీయాలు చేస్తే సహించేది లేదని టిడిపి శ్రీశైలం నియోజకవర్గ సమన్వయ కర్త బన్నూరు రామలింగా రెడ్డి అన్నారు. గురువారం మాజి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తు చేపట్టిన రిలే దీక్షలు 23వ రోజు కొనసాగగా బన్నూరు రామలింగా రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తుందని, శాంతియుతంగా నిరసనలు, ర్యాలీలు చేస్తుంటే వాటిని అడ్డుకోని దాడులకు పాల్పడడం సిగ్గుచేటని అన్నారు. టిడిపికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఓటమి భయంతో సైకోలా ప్రవర్తిస్తు అధికారం ఉందనే అహంకారంతో అరెస్టులు చేయిస్తు, బాబుపై మరన్ని అక్రమ కేసులు బనాయించేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు. చేతకాక అరెస్టుల పర్వానికి తెరలేపారని, ఎంతమందిని అరెస్టు చేసినా తెదెపా గెలుపును ఆపడం ఎవ్వరితరం కాదని, ప్రజలు న్యాయమైన తీర్పును ఇస్తారని అన్నారు . వైసిపి పాలనతో ప్రజలు విసుగు చెందారని, రాబోయే ఎన్నికల్లో వైసిపికి బుద్ది చెప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని, సైకో పాలనను సాగనంపుతూ సైకిల్‌కి స్వాగతం పలుకుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల, పట్టణ అధ్యక్షులు శివప్రసాద్ రెడ్డి, వేణుగోపాల్, మైనార్టీ నాయకులు కలిముల్లా, నాగూర్‌ఖాన్, అబ్దుల్లాపురం బాష, రామ్మూర్తి, సతీష్, టిడపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలికల వసతి గృహాన్ని సందర్శించిన న్యాయమూర్తి



**కర్నూలులీగల్, మేజర్ న్యూస్:** కర్నూలు కలెక్టరేట్ నందు గల సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్, ఆనందనిలయం, బి.సి. బాలికల హాస్టలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సిహెచ్ వెంకటనా శ్రీనివాసరావు ఆకస్మిక తనిఖీలు నిర్వహించినారు. గురువారం సంక్షేమ హాస్టలును సందర్శించి ఆ హాస్టలులోని సౌకర్యాలు, ఆహారం నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించి వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకొన్నారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించారు. ఏవైనా లోపాలు ఉంటే వాటి మీద అవసరమైన చర్యలు తీసుకోవడానికి సంబంధిత ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొనివెళతాము అని తేలేయజేశారు. హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 2వ నెల పింఛన్ అందచేసిన జనసేనపార్టీ నాయకులు



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** మండలంలోని బుగ్గనిపల్లెతాండ గ్రామంలో ఎం.విజయ్ కుమార్‌కు ప్రభుత్వం నుండి పెన్షన్ మంజూరు కాకపోవడంతో జనసేనపార్టీ నాయకులు రెండవ నెల కూడా సొంతంగా రూ 2 వేల రూపాయలు గురువారం అందచేశారు. జనసేనపార్టీ మండల నాయకులు చల్లా మద్దిలేటిస్వామి, రామకృష్ణ ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యనిర్వాహణ కమిటీ సభ్యుడు వట్టినేలనాగరాజు లు మాట్లాడుతూ బుగ్గనిపల్లె తండాకు చెందిన ఎం. విజయ్ కుమార్ పింఛన్ కు ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హత,సదరన్ సర్టిఫికేట్ ఉన్నప్పటికీ ప్రభుత్వం వికలాంగుల పింఛన్ ఇవ్వడం లేదని అన్నారు. కావున గత నెల నుంచి పార్టీ ఆధ్వర్యంలో రూ 2 వేలు అందచేస్తున్నామని ప్రభుత్వ పింఛన్ వచ్చే వరకు అందచేసి కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, మనోహర్ పాల్గొన్నారు.

# పిల్లల హక్కుల గురించి అవగాహన కార్యక్రమాలు

**న్యాయమూర్తి సిహెచ్ వెంకటనాగశ్రీనివాసరావు**



**కర్నూలులీగల్, మేజర్‌న్యూస్ :** కర్నూల్ జిల్లా కోర్టు ఆవరణంలో న్యాయ సేవ సదన్ నందు పిల్లల హక్కుల గురించి అవగాహన కార్యక్రమం న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సిహెచ్ వెంకట శ్రీనివాసరావు నిర్వహించారు. గురువారం వారు మాట్లాడుతూ పిల్లల హక్కులను పరిరక్షించడానికి సంబంధిత విభాగాలకు నల్సా (బాలల స్నేహపూర్వక న్యాయ సేవలు మరియు వారి రక్షణ) పథకం, 2015 మరియు తప్పిపోయిన మరియు గుర్తించబడని పిల్లల కేసులపై ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నది వివరించారు. స్కీమ్ యొక్క ముఖ్య ఉద్దేశాలు జీవన, ఎదుగుదల, రక్షణకు సంభందించిన హక్కులు గురించి భారత రాజ్యాంగంలో పొందుపరిచిన విషయాలపట్ల అవగాహన కల్పించారు. 14 సంవత్సరం లోపల ఉన్న వారిని పనిలో పెట్టుకోకూడదు. పిల్లలకు విద్య పట్ల ఆసక్తి కలిగేలా వారిని ప్రోత్సహించాలి. పిల్లలలో నేర స్వభావాన్ని పెంపొందించవద్దని తెలిపారు. తప్పిపోయిన పిల్లలకు పునరావాసాన్ని కలిపిస్తామని మరియు వారి భాగోగులు విద్య, వైద్య, తదితర సౌకర్యాలను చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ యస్ మనోహరు, బి.సి. వెల్ఫేర్ ఆఫీసర్ పి.వెంకలక్ష్మమ్మ, పోలీసు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్స్, సంభందిత శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీలో ఐటి శాఖ దాడులు



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** బేతంచెర్ల మండల పరిధిలోని సిమెంట్ నగర్ లోని పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీలో తమిళనాడు ఐటి శాఖ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. తమిళనాడుకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్తకు చెందిన జగత్ రక్షక్ సంస్థలలో ఐటీ శాఖ సుమారు 40 సంస్థలలో ఏక మొత్తంగా ఒకేసారి దాడులు నిర్వహిస్తున్నట్లు సమాచారం .అందులో భాగంగా అదే సంస్థకు చెందిన పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ లో తమిళనాడు ఐటీ శాఖ అధికారులు నలుగురు, కర్నూలు ఐటీ శాఖ అధికారులు ఇద్దరు పాల్గొన్నట్లు సమాచారం. జులై 2021 ఇప్పటి వరకు ఫ్యాక్టరీ లో జరిగిన లావాదేవిలు, సిమెంట్ ఉత్పత్తి, రికార్డులు పరిశీలించినట్లు సమాచారం. అయితే ఫ్యాక్టరీ ఆవరణలోకి యాజమాన్యం ఎవరిని అనుమతించక పోవడం గమనార్హం.

# కర్ణాటక మద్యం స్వాధీనం

**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** బేతంచేర్ల మండలములోని ఆర్ ఎస్. రంగాపురం గ్రామములో కర్ణాటక కు చెందిన 90 ఎం ఎల్ పరిమాణం కలిగిన 61 జాన్స్ ఒరిజినల్ ఛాయిస్ డిలాక్స్ విస్కీ టెట్రా ప్యాకేట్స్ ను కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ జి. భీమ లింగ గురువారం తెలిపారు. కర్ణాటక మద్యం అమ్ముతున్న ముల్లగుర్తి మధుభూపాలుడు అను వ్యక్తి ని అరెస్ట్ చేసి విచారణ చేయగా డోన్ పట్టణమునకు చెందిన దూదేకుల దస్తగిరి, దూదేకుల షేక్షా వలి మద్యం సరఫరా చేస్తున్నారని తెలిపారు. ముగ్గురి వ్యక్తుల మీద కేసు నమోదు చేసి, ముద్దాయిలను జె ఎఫ్ ఎం సి డోన్ ముందర హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్లు వారు తెలిపారు.

# కర్నూలు ప్రజల కోసమే రాజకీయాల్లో ఉన్నాం.. టి.జి భరత్

**1 వ వార్డులో వైసీపీ నుండి టిడిపిలో చేరిన బలమైన వర్గం**

**కర్నూలు, మేజర్ న్యూస్ :** కర్నూలు ప్రజల క్షేమం కోసమే తమ కుటుంబం రాజకీయాల్లో ఉందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు.నగరంలోని 1 వ వార్డు పరిధిలోని బుడాబుడి మసీదు వద్ద వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి బలమైన యువత చేరారు. టిడిపి మైనారిటీ కమిటీ నగర అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో 1వ వార్డుకు చెందిన సలీం ఖాన్, మెహబూబ్ ఖాన్, సులేమాన్ ఖాన్, అస్లాం ఖాన్, అబ్దుల్, షా నవాజ్, ఇంతియాజ్, నాసిర్, జావిద్, మోయిన్, బాషా ఖాన్, యూనిస్ భాష, ఖాజా, అహ్మద్ అలీ, సాదత్ లు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ యువకులు సరైన సమయంలో మంచి నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కష్టపడాలని చెప్పారు. ఆ తర్వాత కర్నూలు ప్రజలకు ఎలాంటి మేలు చేయాలో తాను చూసుకుంటానని హామీ ఇచ్చారు. తన తండ్రి కర్నూలు ప్రజలకు ఎంతో సేవచేశారని..తాను కూడా కర్నూలును అభివృద్ధి చేయడంతో పాటు ఇక్కడిప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్న ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు.తనకున్న కెపాసిటీతో కర్నూలుకు పరిశ్రమలు తీసుకువచ్చి ఇక్కడి యువతకు ఉద్యోగాలు కల్పిస్తానన్నారు. ఎన్నికల సమయంలో కుల మత రాజకీయాలు చేసే వ్యక్తులను నమ్మొద్దని ప్రజలను కోరారు. ఎప్పటికీ తాము హుందాగా రాజకీయాలు చేస్తామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే అన్ని విధాలా ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.కర్నూలులో తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని కోరారు. ఒక్క చాన్స్ ఇస్తే తన సత్తా ఏంటో ప్రజలకు చూపిస్తానని చెప్పారు. సరైన పరిపాలన చేయకపోతేఆ తర్వాత జరగబోయే 2029 ఎన్నికల్లో తనకు ఓటే వేయకండని.. అసలు ఎన్నికల్లో తాను పోటీయే చేయనని భరత్ అన్నారు. ప్రజలు అన్నీ ఆలోచించి ఎన్నికల సమయంలో నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. తాను డబ్బుల కోసం రాజకీయాల్లో లేనని.. ప్రజాసేవే తమకు ముఖ్యమన్నారు. ఏ ప్రభుత్వంలో మేలు జరుగుతుందో, ఎలాంటి వ్యక్తిని ఎమ్మెల్యే చేసుకుంటే సేవ చేస్తారో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు జహంగీర్ బాషా, భాస్కర్,రమీజ్, చేపల రమేష్, పాల్గొన్నారు.



టీజీ భరత్ సమక్షంలో వైసీపీ నుండి టీడీపీలో చేరిన యువత

## శ్రీమఠం ప్రాకారంలో అయోధ్య రామమందిరం నమూనా



అయోధ్య రామమందిర నిర్మాణశైలిలో నమూనా ఆలయం చూస్తున్న టీటీడీ సభ్యులు వై.సీతారాంరెడ్డి

**మంత్రాలయంమేజరున్యూస్ :** జగద్గురువులు శ్రీరాఘవేంద్రయతీంద్రులు సజీవంగా కొలువైన మంత్రాలయం జగ ద్విధితం. ఈ మహిమాన్విత పుణ్యక్షేత్రం విశ్వవ్యాప్తమైంది. ప్రతి రోజు వేలాదిగా, ఉత్సవాల సమయంలో లక్షలాధిగా భక్తులు తరలివస్తుంటారు. ఈ కారణంగా శ్రీమఠం ధాతల విరాళాలతో శ్రీమఠాన్ని భక్తులు చేరుకొనే భక్తులకు ఆధ్యాత్మికతను చాటేలా శ్రీమఠం గత చరిత్రకు చెందిన పరమపూజ్య పీఠాధిపతుల కళాకృతులతో అత్యంత రమణీయంగా తీర్చిదిద్దిన శిల్ప సౌందర్యం భక్తులను ఆధ్యాత్మక ప్రపంచంలోకి నెట్టివేస్తుంది. ఈ పరంపరలో శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్ర తీర్థులు మరో అడుగు ముందుకు వేసి సుమారు 12 ఎకరాల శ్రీమఠం స్థలంలో శ్రీరాముడి 108 అడుగుల కాంశ్య విగ్రహాన్ని త్వరలో ఏర్పాటు చేయనున్నారు. ఈ నేపథ్యంలో శ్రీమఠం ప్రాంగణంలో శ్రీరాముడు త్రేతాయుగంలో పరిపాలించిన అయోధ్యలోని రామాలయం నిర్మాణ శైలిని పోలిన మందిరా న్ని ఏర్పాటు చేశారు. ఈ మందిరాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు వై.సీతారాంరెడ్డి, మంత్రాలయం సర్పంచు భీమయ్య, భక్తులు ఆసక్తిగా చూడటం గమనార్హం.

## అంగరంగ వైభవంగా దశమి మహోత్సవం

**-కన్నుల పండుగగా సాగిన అశ్వసేవ**

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** కొలిచేవారికి కొంగుబంగారంగా, భక్తుల కోర్కెలు తీర్చే కలియుగదైవంగా పిలిచే చింతలాముని నల్లారెడ్డిస్వాములవారిని దశమి వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆదోని డివిజన్లో అత్యంత వైభవంగా జరిగే ఉత్సవాల్లో గోనెగండ్ల దశమి ఉత్సవానికి ప్రత్యేక ఉంది. ఈ ఉత్సవాలను భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. దశిమి మహోత్సవం ఐదు రోజుల పాటు వైభవంగా జరునుంది. 4వ తేదీన రాత్రి పల్లకిసేవతో స్వామి వారి ఉత్సవాలు ప్రారం భమయ్యాయి. 5వ తేది దశిమి ఉత్సవం వైభవంగా జరిగింది. 6వతేదిన సాంస్కృతిక కార్యక్రమాలు, 7వతేదిన పారువేట ఉత్సవం, 8వ తేదిన ఆరాధన ఉత్సవంతో స్వామి వారి దశమి ఉత్సవాలు ముగుస్తాయి.

**పాడి పంటలకు తెలిపే అశ్వం నడక :** స్వామి వారి ఆశ్యసేవ ఎంతో ప్రాముఖ్యతను చోటుచేసుకుంది. ఆశ్యంను సాక్షత్తు స్వామి వారి రూపంగా భక్తులు కొలుస్తారు. దేవాలయ పీఠాదిపతులు స్వామివారి ఆశ్వాన్ని ప్రత్యేకంగా అలంకరించి దేవాలయంలో హజలుచేశారు. అనంతరం రాత్రి 2 గంటలకు ఓబిలేను స్వామి దేవాలయం నుంచి ఆశ్వాన్ని మేళతాళలతో ఊరేగిస్తు చింతలాముని నల్లారెడ్డి స్వామి దేవాలయంకు చురుకుంది. ఆ దారిలో భక్తులు ఆశ్వానికి పళ్లు, పూలు సమర్పిస్తారు. ఆశ్యం కదిలే కదలికలను బట్టి ఆ ఎడాది పాడి పంటలు ఉంటాయాని భక్తుల నమ్మకం.మహోత్సవంలో ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు బీవీ జయనాగేశ్వరరెడ్డితో పాటు, టీడీపీ జిల్లా కార్యదర్శి ప్రభాకర్నాయుడు, బీజేపీ నియోజక వర్గ ఇన్చార్జి మురహరిరెడ్డి, ఆ పార్టీ నాయకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.







పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర బీవీ




